"రాజా వో రాజోయి! రాజోయి సారంగూడా!
రాజులేనప్పుడు సారంగూడా!
రారాద పోరాద సారంగూడా!
బుళక్! బుళక్!

అని. ఎప్పుడు వచ్చేరో రామీని అప్పిని–రామి తన చీర చెంగుతో నాగన్న వీపుమీద తెల్లనుసి దులుపుతూ "వెళ్లరాదు పిలుస్తూన్నట్టున్నది. చితరాంగి మేడకు. నాగన్నమామా! మా చెవులు దోరెట్టుకు వింటున్నావు!" అంది రామి. "తల్లీ! మీ మేడెలాంటిదో మాచితరాంగి మేడ అలాంటిదే. కనబడదు ఎవరికీ" అన్నాడు పాటగాళ్లల్లో గిరజాలవాడు. "నీక్కనబడదుగాని అబ్బి! మా నాగన్నమామకు కనబడద్ది. ఏం మావా?" అంది రామి. నాగన్న అన్నాడు "నీవి సితరాంగి కళ్లైతేసరి" అని. "అలాగ్గానే మాంవా! నాకంచెడు గెంజిలో ఏమేడనీడ ఆన్తే ఆమేడే నాది. మధ్యాహ్నం పాటాడి వెచ్చగంజి తాగుతూంటే ఆ బచ్చోరి మేడకీయెళ్లినాకొడుకులు వచ్చుంటే నాసామిరంగా! వీళ్ళ కుంచంపాటకు నాకంచెడుగంజి పోసివుందును" అంది రామి. "రామీ! నీవు మహ భారీ మనిషివే" అన్నాడు నాగన్న. "దాన్నేం చూస్తావ్?–నీ సీలుకుంచం–విందూ పాట" అంది అప్పి కిలకిలనవ్వుతూ. పాటగాళ్ల కొదవేంటింక? కుంచంపాట క్కంచెడుగంజి వార్షికమైపోయిండి.

... ... ... ... ...

## రెడీ! క్లిక్!

ఒకేకాలమప్పుడు ఎన్ని వినిపిస్తాయో ఎప్పుడైనా విన్నారా పాఠకులు? ఉదహరణకు కొత్తటైమ్ ఉదయం ఆరుగంటలు తీసుకోండి–ఓ రైలు కూత, ఏదో పోలీసు బిగులు, కోడిపుంజు కొక్కొరోకో, బొగుబస్సు మూలుగు, జటకాబండి టక్‌టక్ రాత్రి తెల్లవార్లూ ప్రణయ

కలహంతో అన్యోన్యం మూకీభావంలో వుండి అప్పుడే రాజీపడ్డ యౌవనదంపతుల పూ్ఛ! పూ్ఛ!

ఇతరచప్పుళ్ళల్లో కలిసిపోకపోతుందా అని ఊ ముద్దుమీద ముద్దు పెట్టుకున్నారు అచ్చన్న, అమ్మన్న. అచ్చన్న మగవాడు, అమ్మన్న ఆడదీని. అమ్మన్న "ఆరైంది లేవండి" అంటూవుంటే అచ్చన్న కొత్తటైము ఆరే అంటున్నాడు.

తొలికూసిన "ప్రయాణి" వెనకాల "గూడ్సు" అప్పుడే నిండుపొద్దుల యిల్లాలి నిట్టూర్పుల్లా ఉండుండి గుప్‌గుప్‌మంటూ పోతూవుంది. తొత్తవిన్న బిగులు ననుసరించి పటాలంవాళ్ళ జోళ్ళు తార్రోడ్డునప్పుడే ధుమాచేసి పారేస్తున్నాయి. కోడిపుంజుతో ఎదిరి కోడిపుంజు డీకొట్టింది అప్పుడే. బస్సుతోత జరుగుతూ వుంది. జట్కాగుర్రం హరాంచేస్తూవుంది. ఏదో మార్పు తక్కిన వాటి అన్నిటిల్లోనూ కలిగింది కాని 6-30 అయినా పూ్ఛపూ్ఛలు అలాగ్గానే వున్నాయి.

6-30 కు ఎ. ఆర్. పి. సైరన్ కూసింది. "సైరన్ వెయిలింగు విన్నావా? సూర్యుడు మాత్రం పొడుస్తాడా? వాడికి మాత్రం బాంబూలంటే భయంకాదూ?—పడుకో" అన్నాడు అమ్మన్నతో అచ్చన్న. అమ్మన్న "మంచంకింద దూరదాం అండీ" అంది బెమురుతో. అచ్చన్న అది సరియైన ఆలోచనే. ఎ. ఆర్. పి. విధుల ననుసరించే సలహా చెప్తున్నావు" అన్నాడు. "అల్ క్లియర్ లాగుంది వినండి" అంది. "వినేదేమిటి? అయితే మంచంమీద పడుకో" అన్నాడు అచ్చన్న. "అది కాదండీ కిటికీలోంచి సూర్యకిరణాలు పడుతున్నాయండీ నా కళ్లమీద" "నీళ్లమీద పడితే అవి అల్ట్రావొయొలెట్ రేస్ మరీ మంచిది"—

ఏలాగైతేం పాతటైమ్ తొమ్మిదింటికి దంపతులు అచ్చన్న [illegible] పడకగదిలోంచి యివతల పడారు.

అప్పటి కప్పుడే పత్రికా విలేఖరి ఇంటింటికీ వచ్చి బాగా వినిపించిందా? సైరన్” అని అడుగజొచ్చాడు. ఒకాయన సంధ్యావందనం చేసుకుంటున్నాను అన్నాడు అసైముకు. ఒకా యన పొతుంకాయలో నశ్యం కూరుకుంటూ వున్నానన్నాడు ఆవేళకు. ఒకావిడ బట్టలుతుక్కుంటూ వున్నానంది ఆ ముహూ ర్తానికి. ఒక్కర్తె కుండకడుక్కుంటూ వున్నానంది ఆ గడియకు. ఒక్క అచ్చన్నమాత్రం ఘట్టిగా “బాగా పనిచేసింది సైరన్” అన్నాడు. పత్రికా విలేఖరి ఆ జవాబుతో తృప్తిపొందక “మీకేనా మీయింట్లో వాళ్లందరకూకూడా వినిపించిందా?” అన్నాడు. అచ్చన్న “వినిపించడమేమిటి? అది బాగా పనిచేసింది అంటూంటే మా యింట్లో వాళ్ళందరికీ అంతే. ఏం? అమ్మన్నా” అన్నాడు అచ్చన్న చేరపిల్చి అడిగినట్టు.

అమ్మన్న సిగ్గుపడింది, అచ్చన్న విలేఖరితో “మీకెందు కవంతా! మా యిద్దరిమీద బాగా పనిచేసింది అని వ్రాసియిస్తాను కావలిస్తే” అన్నాడు. విలేఖరి “అదేనండి నేకోరేది. మేం విన్నా వినకున్నా పురజనుల సరియైన అభిప్రాయమే మా కవసరం” అన్నాడు. “మీమాట వ్రాయించుకుంటే వ్రాయించుకోండి, అందులో నాపేరుకూడా ఇరికించకండి” అంది అమ్మన్న భర్తతో. విలేఖరి “ఫరవాలేదు తల్లీ! మేం చేస్తూవున్నది పరోపకారం. సర్వేసర్వత్రా వార్తదానం. ఫరవాలేదు తల్లీ! మీపేరుకూడా వుణ్ణీయ్యండి. ముఖ్యంగా మేం రిపోర్టుచేసే విషయమై ఆడవాళ్ళ అభిప్రాయాలే ఎక్కువ మంజూరు” అన్నాడు. అమ్మన్న “ఆక్రో శించిన తర్వాత మళ్ళీ ఆల్‌క్లియర్ ఇవ్వబడిందా?” అని అడిగింది. విలేఖరి “ఆ! తల్లీ! దీర్ఘంగా అమ్మా!” అన్నాడు. అచ్చన్న “అదే కూడనిపని జరిగింది. ఆల్‌క్లియర్ కుయ్యాడం తోనే సూర్యుడు పొడిచి వూరుకున్నాడు. మాకు పొద్దు పొడవ కూడదు, మా యిద్దరకూ ఆవిషయంలో ఏకాభిప్రాయమే. మీరు

కావలిస్తే "సైరిన్ ఏడుపు బాగా పనిచేసిం!" దని వ్రాసియిస్తాము. అమ్మన్న "అప్పుడు మాత్రం ఏం జరిగింది? ఆయనగా రాల్లా అంటారుగాని" అని ఏదో పెదవులధ్వని నభినయించింది.

ఆ అభినయంలో ఆమె రెండు పెదవులూ చప్పగా చప్పరించి పు–చు–అని విడదీసి అన్నట్లైంది. విలేఖరి నిరుత్తరుడై పువ్వులకేసి చువ్వలకేసి చూశాడు. ఆ అభినయమే అచ్చన్నకు సంయుక్తంగా ప్లుతంగా వినబడి అతులిత మాధురీ మహిమ జ్ఞప్తికితెచ్చింది. గడియారంకేసి చూశాడు. ఈ మార్నింగ్ హాప్ పాసిక్సు కాదండీ సైరన్‌కూసింది అన్నాడు అచ్చన్న. పత్రికా విలేఖరి గోడగడియారంకేసి చూచి "ఆ టైమ్ అలాగే వుంచాశారేం?" అన్నాడు. అది బాగా పనికివచ్చింది అన్నాడు అచ్చన్న. అమ్మన్న "పేపర్లోకి మాపేర్లు ఎక్కించకుండా అది బాగా పనిచేసిందని ఎన్నిసార్లు వ్రాసుకున్నా మా అభ్యంతరం లేదు" అంది. అచ్చన్న "దానివల్ల వాళ్ళకేం ప్రయోజనం. వ్యక్తుల అభిప్రాయాలకువున్న విలువ ఊరికే పదిమందిమీద పనిచేసింది అంటే వుండదు. అందుకే మందుల విషయమై మిస్ సో అండ్ సోమీద "దిస్ సో అంట్ సో" బాగా పనిచేసింది అని వ్రాసుకుంటారు" అన్నాడు.

"అయితే నాపేరు అమ్మమ్మ అని వ్రాసుకువెళ్ళండి" అంది అమ్మన్న. విలేఖరి "మిమ్మల్ని అలా ఏలాగండీ వ్రాసుకోవడం?" అచ్చన్న "She is barely fourteen" విలేఖరి "అదే నేననుకుంటూవుంటా. అమ్మన్న "అయితే అమ్మాయి" అని వ్రాసుకోండి. విలేఖరి "అలామాత్ర మేలా అండీ? పోర్జరీ అవుతుంది" అచ్చన్న "అమ్మాయి అంటే అయిదేళ్ళపిల్ల అన్నమాట" విలేఖరి ఆమె దేహంవేపు చూచాడు. అచ్చన్న "మీకు ఫొటోగ్రాఫీ వచ్చా ఏమిటండీ?" అన్నాడు. "ఏదో కొంచెం!" అచ్చన్న "అలాగైతే మా ఫోటోలు తీసికొని ఆ ఫోటోల్తోకూడా మీ న్యూస్

ఇన్స్యూచెయ్యండి. పేర్లుమాత్రం వెయ్యబోకండి" విలేఖరి "ఏ నైస్ ఐడియా" అమ్మన్న "ఉండండి! అయితే చీర మార్చుకువస్తా" అచ్చన్న "నాకూ అయిదు నిమిషాలు సెలవు"

ఆ దంపతుల ఫోటో "రెడీ! క్లిక్!"

... ... ... ... ...

## చివర్నో చిన్న లెక్చరు

"పేరు తెలుసుకొని సారు తెలుసుకోవాలా? సారు తెలుసుకొని పేరు తెలుసుకోవాలా?" ఒకానొక చిత్రకళాప్రదర్శనంలో వచ్చిన పెద్ద ప్రశ్న అది. పేరుకుతగ్గ సారు, సారుకుతగ్గ పేరు రెండూ వున్నప్పుడు రెండూ తెలుసుకోవాలి. పేరు పుల్లమ్మ సారు జగన్మోహినిది అయినప్పుడు పేరు అడగకూడదు. పేరు చక్రవాకి సారు పూతనది అయినప్పుడు పేరుమాత్రం తెలుసుకొని సారు చూడకూడదు" అంది కళాభిజ్ఞ. విద్వాంసుడవ్నాడు "ఒక స్త్రీ ఒక పురుషుడు ప్రేమించి పెళ్లిచూపులు చూచుకుంటూ వున్నారూ అంటే ఇద్దరూ ఒకరి సారు ఒకరు తెలుసుకోవడమన్న మాటేగా? పెళ్లప్పుడు పేర్లు చెప్పిస్తారుగదా, అంచేత పేరూ సారూ రెండూ కూడా ఏకకాలమందే తెలుసుకోవాలి" అన్నాడు.

కళాభిజ్ఞ అంది–"పేరు తెలుసుకోకుండా పెళ్ళికావడానికి వీల్లేదూ? ఈ ప్రపంచంలో వీల్లెదూ?" అని. "లేదనే నాఊహ" అన్నాడు విద్వాంసుడు. "నీకు వివాహమైందా?" అని అడిగింది కళాభిజ్ఞ. 'లేదు' అన్నాడు విద్వాంసుడు. "నీకు నాపేరు తెలుసునా?" అని అడిగింది కళాభిజ్ఞ. "తెలియ" దన్నాడు విద్వాంసుడు. నీపేరే నాకు చెప్పలేదు కదా?" అని అడిగింది కూడాను. విద్వాంసుడు "నన్నెరిగున్నవాళ్ళకే నాపేరు తెలిసికోవడం చాలా దుర్ఘటము. అలాంటిది ఇప్పుడు ఇక్కడ కలుసు